## ఆత్మ విశ్వాసంతో గెలుపు..



సినిమా.. ఓ రంగుల లోకం దానిలోకి ఎలా అడుగుపెడదామా అని ఆలోచించేవారే ఎక్కు. అలాంటిది విజయవంతమైన నటి అని పేరు తెచ్చుకుని, రాణిస్తున్న క్రమంలో దాన్నుంచి బయటికి రావాలని ఎవరైనా అనుకుంటారా?కానీ కీర్తన అలా చేశారు ఎందుకంటే..

కీర్తన చాలా చిన్న వయసులోనే కన్నడ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టింది. బాలనటిగా పెద్ద హీరోలతో నటించింది. బుల్లితెరపై కూడా మెరిశారు. 32 సినిమాలు, 48 టీవీ సీరియల్స్ ఆమె ఖాతాలో ఉన్నాయి. ఇందుకోసం జాతీయ అవార్డుతో పాటు ఎన్నో అవార్డులు అందుకున్నారు. మరెన్నో అవకాశాలు తలుపు తడుతున్నాయి, కెరీర్‌లో అత్యుత్తమ స్థాయిలో ఉండగానే నటనకు ఫుల్ స్టాప్ పెట్టి అందరినీ ఆశ్చర్య పరిచాడు. ఆమె లక్ష్యం ఐఏఎస్, నటించాలంటే స్కూల్‌కి సరిగా వెళ్లలేదు. అలాంటి సివిల్స్ సాధించడం ఎంత కష్టం? అని వారు చెప్పారు. కానీ నేను సాధించగలననే నమ్మకం ఉంది. అందుకోసం చాలా కష్టపడ్డారు. ఐదుసార్లు పరాజయాలు ఎదురైనా విశ్వాసం కోల్పోలేదు. ప్రణాళికలు మార్చుకుని సిద్ధమయ్యారు... చివరకు ఆరుసార్లు సాధించారు. రాష్ట్ర సర్వీసులో చేరేందుకు ప్రయత్నించడమే కాకుండా రెండేళ్లపాటు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా కూడా పనిచేశారు. ఆమె ఏడేళ్ల కృషి, ఈ విజయం, ఓర్పు, పట్టుదల, అంకితభావం, ఎవరైనా అనుకున్నది సాధించగలరు. ఒక శ్లోకానికి ఉదాహరణ. అందుకే ఓటమిని అంగీక రించని వారు తప్పక గెలుస్తారు అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. అది వైరల్ అవుతోంది.

# నింగి నుంచి నేలకు దిగి వచ్చెనే !

తొమ్మిది నెలల రోదసిలో చిక్కుకుపోయిన భారత సంతతి సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్‌తో సహా మరో ఇద్దరు వ్యోమగాములు సురక్షితంగా భూమికి చేరుకున్నారు. సునీతా విలియమ్స్.. ధీరత్వానికి మరో పేరు! లేదంటే ఒక వారం పాటు అంతరిక్షంలోకి వెళ్లడం ఏమిటి? 9 నెలల తర్వాత ( 286 రోజులు) తిరిగి రావడమేంటి? అనుకున్న సమయానికి భూమికి తిరిగి రాలేనని తెలిసి కూడా నిరుత్సాహపడలేదా? అందుకు శారీరకంగా, మానసికంగా సిద్ధమయ్యాడు. ఆమె ఈ తొమ్మిది నెలల వ్యవధిని సద్వినియోగం చేసుకుంది మరియు ఆమె కెరీర్‌లో మరింత అనుభవం మరియు నైపుణ్యాలను సంపాదించుకుంది. అదే సునీత..! అందుకే ప్రపంచం మొత్తం ఆమెను కొనియాడుతోంది. తన సుదీర్ఘ అంతరిక్ష ప్రయాణంతో సవాళ్లను సానుకూలంగా ఎదుర్కోగలనని నిరూపించిన సునీత జర్నీ ఎందరికో స్ఫూర్తి.

**నచ్చిందే చేయాలి!** .పెద్ద కలలు కనండి.. కష్టపడండి.. ఎంత పెద్దవారైనా.. పాజిటివ్ వ్యక్తులతో స్నేహం 'చేయండి..' అనేదే సునీత నమ్మే సూత్రం! ఒక్క మాట కాదు.. ఈ విషయాలన్నీ తన జీవితం ద్వారా నిరూపించింది. అంతరిక్ష రంగంలో పురుషాధిక్యత రాజ్యమేలుతున్న తరుణంలో ఈ రంగంలోకి రావాలని కలలు కన్నాం.. ఈ అభిరుచితో సునీత 1998లో తన చదువును ఈ దిశగానే కొనసాగించింది. ఈ తొమ్మిది అంతరిక్ష భాగమయ్యారు ఈ క్రమంలోనే గతంలో ఓసారి 195 రోజులు, మరోసారి 127 రోజులు అంతరిక్షంలో గడిపిన ఆమె. ఈ సారి అనుకోకుండా తొమ్మిది నెలల పాటు అక్కడే ఉండిపోవాల్సి వచ్చింది. అంతే కాదు.. ఇప్పటివరకు 9 సార్లు స్పేస్‌వాక్ చేసిన ఆమె. 62గంటల 6నిమిషాల పాటు అంతరిక్షంలో నడిచారు. తద్వారా ఎక్కువ గంటలు అంతరిక్షంలో నడిచిన తొలి మహిళా వ్యోమగామిగానూ నిలిచారు సునీత ఇలా మన కోరుకున్న రంగంలో అడుగుపెడితే ఇక తిరుగుండదని తన కెరీర్‌విజయాలతో నిరూపించారీ స్పేస్ ఉమన్.



**సవాళ్లే సోపానాలు !** ఎక్కడికైనా వెళ్లి నిర్ణీత సమయానికి తిరిగి రాకపోతే మనసంతా అలాగే ఉంటుంది. గతేడాది జూన్‌లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్‌ఎస్)లో వారం రోజుల పాటు అంతరిక్ష యాత్రలో చేరిన సునీత.. అంతరిక్షయానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో తొమ్మిది నెలల పాటు అక్కడే ఉండాల్సి వచ్చింది. ప్రమాదవశాత్తు అక్కడే ఆగిపోయినా.. ఆమె మానసిక క్షోభకు గురికాలేదా? తన సంతోష ప్రదేశంలో ఉన్నానని సంతోషం వ్యక్తం చేశాడు. వ్యోమగాములు అంతరిక్షంలో ఎన్ని రోజులు ఉండాలో భూమిపై తగిన శిక్షణ తీసుకుంటారు. వారు ఆ ప్రయాణానికి అవసరమైన ఆహారం మరియు ఇతర వస్తువులను తీసుకువెళతారు. ఇలా నెలల తరబడి ఉండాలంటే తిండికి ఇబ్బంది పడాల్సి వస్తుంది. బరువులేని ప్రదేశంలో శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడం ఒక సవాలు, మరోవైపు మనం ఎప్పుడు భూమి పైకి వస్తామో తెలియని పరిస్థితుల్లో మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటారు. అయితే సునీత ఈ సవాళ్లను అధిగమించి ఈ తొమ్మిది నెలలు అంతరిక్షంలో ఆనందంగా గడిపింది. తాజాగా తిరుగు ప్రయాణం తర్వాత స్పేస్ మిస్ అవుతుందని ఆమె చెప్పడం గమనార్హం! అతను తన సుదీర్ఘ అంతరిక్ష ప్రయాణాన్ని అనేక నైపుణ్యాలను సంపాదించడానికి ఉపయోగించాడు. వ్యక్తిగత జీవితంలో కానీ, కెరీర్‌లో కానీ ఎదురయ్యే సవాళ్లకు భయపడకండి... వాటిని మన లక్ష్యసాధనకు సోపానాలుగా మార్చుకుంటే మనల్ని మనం ప్రత్యేకంగా తీర్చిదిద్దుకోవచ్చు అనడానికి సునీత స్పేస్ జర్నీ నిదర్శనం.

**నిత్య విద్యార్థులారా!.** వ్యోమగామిగా దాదాపు పాతికేళ్లకుపైగా అనుభవం గడించిన సునీతకు .. అంతరిక్ష రంగంలో తెలియని విషయమంటూ ఉండకపోవచ్చు. అయినా ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే సిద్ధాంతాన్ని నమ్మిన ఆమె.. తన కెరీర్‌కూ ఈ సూత్రాన్ని అప్లై చేసుకున్నారు.అందుకే నిత్య విద్యార్థిగా ఉండడానికే ఇష్టపడతానంటూ పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారామె. అంతెందుకు.. తన తొమ్మిది నెలల సుదీర్ఘ అంతరిక్ష యాత్రలో కూడా ఇదే విషయం నిరూపించారు సునీత. తిరిగి భూమ్మీదకు ఎప్పుడు వెళ్లినో అన్న ఆలోచన మానేసి.. నాసా తనకు అప్పగించిన పలు విధుల్ని సమర్థంగా నిర్వర్తించారు. ఈ క్రమంలో ఐఎస్ఎస్ నిర్వహణ బాధ్యతలు చూసుకోవడం, ఏవైనా రిపేర్లు అవసరముంటే చేయడ, అంతరిక్షంలో వ్యవసాయం–భారరహిత ప్రదేశంలో శారీరక ఆరోగ్యం తదితర సుమారు 150 అంశాలపై ప్రయోగాలు, పరిశోధనలు చేశారామె. వీటి నుంచి తన కెరీర్ అభివృద్ధికి కావాల్సిన బోలెడన్ని విషయాలూ నేర్చుకున్నారు. సునీ. తద్వారా ఎంతోమందికి కెరీర్ మార్గనిర్దేశనం చేశారు.

**టీమ్ వర్క్ కావాలి! ......** ఏ ఉద్యోగమైనా సరే.. బృందంతో కలిసి పనిచేయాల్సి వస్తుంది. అయితే మనం పనిచేసే బృందంతో కలుపుగోలుగా ఉన్నప్పుడే మన వంతు పనిని పూర్తిచేయగలుగుతాం. ఇందుకు చక్కటి కమ్యూనికేషనే కీలకం అంటారు సునీత. తన అంతరిక్ష యానంలోనూ ఆమె ఈ విషయం నిరూపించారు. ఈ తొమ్మిది నెలల కాలంలో స్పేస్‌లో గడిపిన ఆమె..స్పేస్ స్టేషన్ రిపేర్లు, ఇతర అధ్యయనాలు, ఆయా అంశాలపై పరిశోధనలు.. వంటివన్నీ తనతో పాటు వెళ్లిన సహా వ్యోమగామి విల్‌మోర్ తో పాటు ఇతర వ్యోమగాములతో కలిసి నిర్వహించారు సునీత. అప్పుడప్పుడూ నాసా ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఫొటోలే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం! ఇలా బృందాన్ని సమన్వయం చేస్తూ ముందుకు సాగడం వల్ల ఉత్పాదకత మెరుగు పడుతుందని, పరోక్షంగా ఇది కెరీర్ అభివృద్ధికీ దోహదం చేస్తుందని తన అంతరిక్ష యాత్రతో నిరూపించారామె.

**ఆరోగ్యమే మహాభాగ్యం !..** వ్యక్తిగతంగానైనా, వృత్తిలోనైనా రాణించాలంటే ఆరోగ్యంగా ఉండడమూ ముఖ్యమే! అందుకే అనుకోకుండా నెలల తరబడి స్పేస్‌లో చిక్కుకుపోయినా తన ఆరోగ్యాన్ని మాత్రం నిర్లక్ష్యం చేయలేదు సునీత. అప్పుడప్పుడూ నాసా పోస్ట్ చేసే ఫొటోల్లో ఆమె బక్కచిక్కిపోయినట్లుగా కనిపించేసరికి ఆమె ఆరోగ్యం గురించి చాలామంది ఆందోళన చెందారు. కానీ తాను మాత్రం అంతరిక్షంలో సంతోషంగా ఉన్నానని, తన వర్క్ వుట్ రొటీన్‌ని కొనసాగిస్తున్నానని ఓ సందర్భంలో చెప్పుకొచ్చారామె. ఉద యాన్నే 6.30 గంటలకు దిన చర్యను ప్రారంభించే సునీత. సుమారు రెండు గంటల పాటు వ్యాయామాలు చేసువారు. శూన్య గురుత్వాకర్షణలో ఒకచోట స్థిరంగా ఉండి వ్యాయామాలు సాధన చేయడానిక వీలు ఎఆర్ఇడిరె ఉపయో గించారామె. దీని సహాయంతో వ్యాయామాలు సాధన చేశారామె. ఇలా ఎక్క దున్నా, ఎంత బిజీగా ఉన్నా వ్యాయామానికి మాత్రం ప్రాధాన్యమివావలని అదే మనల్ని ఆరోగ్యంగా, యాక్టివ్‌గా ఉంచుతుందని చెప్పకనే చెప్పారీ స్పేస్ లవర్.



సునీత విలియమ్స్‌కు స్పేస్ సెంటరే కుటుంబం అంటారు. ఆమె ఫ్యామిలీ మెంబర్స్. ఆమెకు ఏది ఇష్టమో తమకు అదే ఇష్టం అదే చెబుతారు. తండ్రి దీపక్ పాండ్యా, తల్లి ఉర్సు లిన్ బోనీ పాండ్యా వారి ముగ్గురు సంతానంలో సునీత చిన్నది. అన్నయ్య జె.థామస్‌తో పాటు అక్క దీనా ఆరంద్ ఉన్నారు. అమెరికా లోనే జన్మించిన సునీత చదువు అంతా అక్కడే సాగింది. చదువు పూర్తయ్యాక తండ్రి దీపక్ పాండ్యా సూచనలతో అమెరికన్ నేవీలో జాయిన అయ్యారు. నేవీలో పనిచేస్తున్న సమయంలోనే మైఖేల్ జె.విలియమ్స్‌తో పరిచయం స్నేహంగా మారింది, వివాహ బంధంతో ఒకటై 20 ఏళ్లుగా కలిసి జీవిస్తున్నారు. టెక్సాస్‌లోని హ్యూస్టన్ శివారులో నివసిన్నారు. ఈ జంటకు పిల్లలు లేరు. ఒక అమ్మాయిని దత్తత తీసుకోవాలని ఉందని చెప్పే సునీతకు పెంపుడు కుక్క గార్బీ అంటే చాలా ఇష్టం. గార్బీతో ఉన్న ఫొటోలను సునీత తరచు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఉంటుంది. 2006లో మొదటిసారి తనతో పాటు భగవద్గీతను అంతరిక్ష కేంద్రానికి తీసుకెళ్లింది. 2012లో ఎం సింబర్ తీసుకెళ్లినట్టు చెప్పిన సునీత గణేష్ విగ్రహాన్ని ఎప్పుడూ తనకు తోడుగా తీసుకెళుతుందట. సునీత విశ్వాసాలకు విలియమ్స్ మద్దతు ఇస్తారు.




## ఫ్యాషన్ ఫ్యాషన్

## నయా మీనాకారి నగలు



నేటి తరాలు మారినా కొన్ని మాత్రం బోర్ అనిపించవు. వాటిల్లో మీనాకారి నగలు ఒకటి. అందుకే పెళ్లయినా వేడుకలైనా చాలామంది మగువల మనసు వీటివైపే మళ్లుతుంది. సంప్రదాయ లుక్‌ని ఇస్తూనే భారీతనాన్నీ అందించడం మీనాకారి ప్రత్యేకత. అసలు దీని అర్థమేంటో తెలుసా? పర్షియన్ భాషలో 'మీనా' అంటే స్వర్గం అని అర్థమట. మొత్తంగా స్వర్గపు అందాల్ని పొదగడమనే భావం స్ఫురిస్తుంది. అక్కడి ఆ అందం మొగలుల కాలంలో దేశానికి పరిచయమైంది. శతాబ్దాల నాటిదైనా ఇప్పటికీ అలరిస్తూనే ఉంది. బంగారం, వెండి, కాపర్ లోహాలపై భిన్నరంగుల ఎనామిల్‌ను తీర్చిదిద్దడం మీనాకారి ప్రత్యేకత. పూలు, నెమళ్లు, క్లాసిక్ మోటిఫ్‌ల్లో ఇమిడి నగకే ప్రత్యేకత తెస్తుంది. ఇప్పుడు వివాహాల్లేవు. బంగారం, వెండి ధరలా.. ఆకాశాన్నంటుతున్నాయి. ఇలాంటప్పుడు వీటి ప్రస్తావన ఎందుకు అనిపిస్తోందా? దుస్తులేవైనా, సందర్భమేదైనా ఎన్నో కొన్ని నగలు మేనిపై మెరవాలినసందే కదా! పైగా ఇప్పుడంతా కాంటెంపరరీ ఫ్యాషన్ జ్యూయెలరీలదే హవా. తాజాగా మీనాకారి వాటిల్లోకీ అడుగు పెట్టింది. ఈ నగలన్నీ అవే. దిద్దులు జుంకాలు, చెయిన్లు, ఉంగరాలు, బ్రేస్‌ల్లె, నెక్లెస్‌లు.. అంతెందుకు, రోజువారీ నల్లపూసల్లోనూ ఇలా ట్రెండీగా అమరిపోయింది. జిర్కాన్ వంటి సెమీ ప్రీషియస్ రాళ్లు నగలకు మరింత అందాన్ని తెచ్చిపెట్టాయి కదూ! నేటితరం అమ్మాయిల మనసునీ బడ్జెట్‌నీ దృష్టిలో పెట్టుకొనిమరీ కాపర్, తేలికపాటి వెండి, రోజ్ గోల్డ్‌ల్లో తీసుకొస్తున్నారు. ఈ నయా అందాలు మీ మనసూ దోచినట్టున్నాయే! ఇంకేం ట్రెండీ నగలతో మేనిని మెరిపించేండి మరి.









## కలర్‌ఫుల్ క్యారెట్ లడ్డు



మామూలుగా రవ్వ లడ్డూ, డ్రై ఫ్రూట్ లడ్డూ చాలాసార్లు చేస్తాం. ఈ రెండూ కలిపి చేస్తే దానికి క్యారెట్ కూడా వేస్తే బాగుంటు ఎప్పుడూ పాతది కాదు.. కొంచెం. ప్రయోగాలు చేస్తే ఇంట్లో ఉన్నవన్నీ తింటారు. అందుకే ఇలా ప్రయత్నిం చాను. ఇందుకోసం ముందుగా అరకప్పు జీడిపప్పు, మరో అరకప్పు బాదంపప్పులను నేతిలో వేయించి పొడి చేసుకోవాలి. కడాయిలో సరిపడా నెయ్యి వేసి కప్పు రవ్వ వేసి, కప్పు క్యారెట్ తురుము వేసి వేయించాలి. పచ్చి వాసన పోయిన తర్వాత.. అరకప్పు కొబ్బరి, ఒకటిన్నర కప్పు పంచదార, అర చెంచా యాలకులపొడి, రుబ్బిన జీడిపప్పు, బాదంపొడి, పిస్తా. ఈ మిశ్రమం కాస్త వెచ్చగా ఉండగానే నిమ్మకాయ సైజు ముక్కలుగా చుట్టుకోవాలి. అంతే.. అరగంటలో డ్రై ఫ్రూట్స్, క్యారెట్, రవ్వ లడ్డు రెడీ.ఇది బలమూ రుచే కాదు.. పిల్లలకు ఆకర్షణీయం గానూ కనిపి స్తుంది.

## వ్యథ

## వ్యసన పరుడిని మరచిపోండి !

**ప్రశ్న : నేను తొమ్మిదవ తరగతి నుంచి ఒక అబ్బా యిని ప్రేమిస్తున్నాను. నేను ఇప్పుడు బిటెక్ ఆఖరు సంవత్సరం చదువుతున్నాను. అతను ఇంటర్ ఫెయిల్ అయ్యారు. గంజాయి వ్యసనానికి అలవాటు పడ్డారు. అలాగే గంజాయి కూడ అమ్ముతున్నారు. ఈ విషయాలు ఈ మధ్య తెలిసాయి. అయినా నా పట్ల చాలా ప్రేమగా ఉన్నారు. మేమిద్దరం అప్పుడప్పుడు కలసి సినిమాలకు వెళుతుంటాము. కొన్ని సందర్భాలలో శారీరకంగా కూడ దగ్గర అయ్యాము. ఈ నేపథ్యంలో ఇద్దరం పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాము. అయితే మా విషయం మా అమ్మా నాన్నలకు తెలిసిపోయింది. దీంతో వారు నన్ను మందలించారు. అయితే మేజర్‌ను అయిన నేను నాకు ఇష్టం అయిన వ్యక్తిని పెళ్లి చేసుకుంటాను. అంటూ పట్టుపడ్డాను. దీంతో మా అమ్మ నాన్న బలవంతంగా చదువు మాన్పించి నన్ను దాదాపుగా ఇంటిలో బందీగా చేశారు. బయటికి వెళ్ళనివ్వడం లేదు. సెల్ ఫోన్ తీసేసుకున్నారు. ఆ అబ్బాయి పలుసార్లు నన్ను కలవడానికి ప్రయత్నించగా నిరోధించారు. 10 రోజుల క్రితం అతను రహస్యంగా మా ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో అమ్మా, నాన్న పెళ్లికి వెళ్ళారు. నన్ను తనతో వచ్చేయమని బలవంతం చేశాడు. అయితే నేను భయపడి వెళ్లడానికి సమ్మతించలేదు. మా పెద్దవారిని వప్పించి పెళ్లి చేసుకుంటానని ఒట్టుపెట్టాను. దీనితో అతని నమ్మి వెళ్ళిపోయారు. మరుసట రోజు అమ్మకు చెప్పి ఒప్పించే ప్రయత్నం చేశాను. ఆమె ససేమిరా సమ్మతించలేదు. అతనికి చదువు, సంస్కారం లేదని పైగా వ్యసనపరుడు అయిన అతనితో కలిసి సుఖ పడటం కష్టమని చెప్పింది. మా నాన్న ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న ప్పటకి అతనికి ఉన్న తాగుడు వ్యసనం వల్ల తాను నరకం అనుభవిస్తున్నాని చెప్పింది. చాలా సార్లు ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించానని, అయితే నా కోసమే బతుకుతున్నాని కనీళ్ళు పెట్టుకు న్నది. ఇప్పుడు నేను మానసిక సంఘర్షణకు గురవుతున్నాను. ప్రేమించిన వ్యక్తికి వ్యసనాలు ఉన్నత మాత్రాన వదిలిపెట్టలని ఆయనకు నేను ఇచ్చిన మాట వేసిన ఒట్టు మరవాలా? లేక తల్లి మాట వినాలా అర్థం కాకుండా ఉంది. ఈ దశలో నాకు పరిష్కార మార్గం చెప్పండి.**

**- ఒక సోదరి, చెన్నై.**





**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**జావాబు :** అమ్మా, మీ మానసిక సంఘర్షణ అర్థం అయింది. నిజానికి మీది ప్రేమ అనడం కంటే తెలిసీ తెలియని వయసులో కలిగిన వ్యామోహం అనవచ్చు. నిజలమైన ప్రేమ అయినప్పటికి గంజాయి వ్యసనానికి అలవాటు పడి, అక్రమంగా గంజాయి అమ్ముతున్న వ్యక్తిని పెళ్లి చేసుకోవడం మూర్ఖత్వం. ప్రేమించిన వ్యక్తిని పెళ్ళిడితే జీవితం సుఖంగా సాఫీగా ఉంటుందని భావిస్తారు. అయితే వ్యసనపరుడు, అసాంఘిక కార్యకలాపాలు చూసే వ్యక్తిని పెళ్ళడితే జీవితం నరక ప్రాయం అవుతుంది. అనడంలో సందేహం లేదు. గంజాయి బానిసల పరిస్థితి సైకోసిస్ రుగ్మతతో బాధపడే వారిలా ఉంటుంది. గంజాయి దొరక్కపోతే వితంగా ప్రవర్తిస్తారు. ఎంతటి నేరమైనా చేయడానికి, ఎంతకైనా దిగజారడానికి సిద్ధం అవుతారు. మాటిచ్చాను, ఒట్టుపెట్టాను అంటున్న మీరు, మీ కోసం వ్యసనాన్ని మానేసి, అక్రమాలకు స్వస్తి చెప్పమని అడగండి. అతనిలో మార్పు వస్తుందేమో పరిశీలించండి. మిమ్మల్ని వదులుకుంటాడేమో కాని వ్యసనాన్ని ఒదులుకోడు. ఒక వేళ డి అడిక్షన్ చికిత్స చేసి మాన్పించినా పూర్తిగా బాగుపడుతాడని చెప్పలేము. కాబట్టి ఊహాలు మాని వాస్తవికంగా ఆలోచించండి. మీ అమ్మ బాధను ప్రేమను అర్థం చేసుకోండి అతన్ని మరచిపోయి చదువు పూర్తిచేయడానికి ప్రయత్నం చేయండి. మీ కాళ్లపై మీరు నిలబడి తగిన వ్యక్తిని పెళ్లి చేసుకోండి, వ్యవనపరుడితో పెళ్ళి నరక ప్రాయం అని గుర్తించండి.

## అరటిపండు ఎంత మంచిదో !

ఇది ఏడాది పొడవునా అందుబాటులో ఉండేది. ఇది ఎంత మేలు చేస్తుందంటే, ఇది ఖచ్చితంగా అరటిపండు, పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్, రిబోఫ్లేవిన్, ఫోలేట్, కొవ్వు, బి6, సివిటమిన్‌లతో కూడిన మంచి పోషకాహారం. ఇది ఆహారాన్ని త్వరగా జీర్ణం చేస్తుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. గుండె జబ్బులు రానివ్వవు, మనసుకు సంతోషాన్నిస్తుంది. ఇది జ్ఞాపకశక్తిని పెంచుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు నొప్పి, వాపులను తగ్గిస్తాయి. ఇవి మొత్తం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్మోన్లను నియంత్రిస్తుంది. అరటిపండు కిడ్నీ సమస్యలను నివారిస్తుంది. వ్యాయామం తర్వాత అరటిపండు తినడం అలవాటు చేసుకుంటే నీరసం తగ్గి తక్షణ శక్తి వస్తుంది. ఇంత మేలు చేసే అరటిపండు కూడా చాలా రుచిగా ఉంటుంది కాబట్టి ఇష్టం వచ్చినట్టు తినొచ్చు. మీరు దీన్ని ఓట్ మీల్, మిల్క్ షేక్స్, స్మూతీస్ మరియు సలాడ్‌లకు జోడించవచ్చు. మీరు స్వీట్లు కూడా చేయవచ్చు. ఈ ప్రయోజనాలు ఉన్నప్పటికీ, మీరు అలెర్జీలు, ఆస్తమా లేదా సైనస్ సమస్యలతో బాధపడుతుంటే, మీరు అరటిపండ్లకు దూరంగా ఉండాలి.



## ఆధ్యాత్మికం

## స్మరణమాత్ర ప్రసన్నాయ



ఎవరైనా సంబంధం ఉండనిదే ఒకరు ఇంకొకరి వద్దకు పోరు అంటారు సాయిబాబా. ఎవరు ఎవరినైనా కలిసినా, ఆ సందర్భంలో ఏమి మాట్లాడుకోవాలో ముందుగానే నిర్ణయమై ఉంటుంది. ఎంతవరకు మాట్లాడాలో అంతే మాట్లాడటం జరుగుతుంది. వీసం ఎక్కువ, తక్కువ పలకటం జరగదు. ఒన సాయి భక్తుడు వేరెవరైనా బాధలలో ఉంటే, సాయిని గూర్చి తెలపటం జరుగుతుంది. అలాతెల్పటం కూడా సాయి నిర్ణయమే. అనంతపురంలో సుప్రసిద్ధ వకీలు శ్రీమల్లి రెడ్డి. ఈయన చాలా కాలం నుండి సాయి భక్తుడే. మల్లరెడ్డి సాయి భక్తుడు కాక ముందు నుంచే స్వామి కేశవయ్య సబ్ రిజిస్ట్రార్‌గా పని చేసే వారు. అవినీఇ పరులైన ఉద్యోగులంటే ఆయనకు గిట్టేది కాదు. అటువంటి వారిని సహించే వారు కాదు. తోటి ఉద్యోగులలో చాలా మందికి వీరంటే సరిపడేది కాదు. కుటుంబంలో అనారోగ్యం, ఉద్యోగులతో శతృత్వంతో ఈయనకు మనశ్శాంతి లేకుండా పోయింది. మల్లిరెడ్డి ధర్మవరం వెళ్లినప్పు డల్లా ఆయనతో స్టేషన్‌కు వెళ్లి



అనంతపురం రైలు కదిలే వరకు మాట్లాడుకునే వారు. అదేమి చినరతమో గాని మల్లి రెడ్డిస్వామి కేశవయ్య స్టేషన్ వరకు వెళ్ళారు. ఇక రైలు కదుల్తుంది అనగా 'సాయి బాబాను పూజించు', నీ కష్టాలు తీరును అన్నారు. మల్లరెడ్డి మొదటిసారిగా సాయిబాబా పవిత్ర నామం ప్రథమంగా ఆ రోజే విన్నారు స్వామి కేశవయ్యగారు. సాయిబాబా గూర్చి ఆలోచిసూనత ఇంటికి వచ్చి భార్యతో సాయిబాబా పటం తెప్పించుకొని పూజ చేద్దాం అన్నారు. ఆశ్చర్యం ఆ రాత్రే సాయి స్వప్నంలో ప్రత్యక్షమై నాలుగైదు నిమిషాలు దర్శనమిచ్చారు. ఆయనకు బ్రహ్మానందం కలిగింది. మరునాడే షిరిడీ నుంచి సాయి సంస్థాన్ వారు పంపిన సాయి ఫొటో వచ్చింది. మరో రెండు రోజులకు ఊదీ వచ్చింది. అసలు సంస్థాన్ వారికి అప్పటివరకు స్వామి కేశవమయ్య ఎవరో తెలియదు. అయితే షిరిడీ నుండి సాయి పటము, ఊదీ ఎలా వచ్చాయి? అదే సాయి మహిమ !

- యం.పి.సాయినాథ్

